::: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్పదం" :::

::: రచన :- శ్రీ అన్నమాచార్యుల వారి సంకీర్తన - 11.09.2021 :::

::: గానం :- శ్రీమతి వాణీ జయరామ్ :::

01. పల్లవి : దేవదేవు డెక్కెనదె దివ్యరథము ।
మావంటి వారికెల్ల మనోరథము ॥ ॥ దేవ ॥

02. చరణం : జగతి బాలులకై జలధులు వేరజేసి ।
పగటున తోలెనదె పైడి రథము ।
మిగులగ గోపగించి మెరయు రావణుమీద ।
తెగియెక్కి తోలెనదె దేవేంద్ర రథము ॥ ॥ దేవ ॥

03. చరణం : దిక్కులు సాధించి సీతాదేవితో అయోధ్య ।
పక్కన పరలిచె పుష్పక రథము ।
నిక్కి నరకాసురుపై నింగిమోవ నెక్కితోలె ।
వెక్కసపు రెక్కలతో విష్ణురథము ॥ ॥ దేవ ॥

04. చరణం : బలిమి రుక్మిణి దెచ్చి పరులగెలిచి యెక్కె ।
అలయేగు పెండ్లి కల్యాణ రథము ।
యెలమి శ్రీ వేంకటాద్రి నలమేలుమంగ గూడి ।
కలకాలమును యేగె ఘనమైన రథము ॥ ॥ దేవ ॥

- - -